## పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగే విధంగా సౌకర్యాలు కల్పించాలి : సి.ఎ.సి.ఎల్.



**కావలి పెన్ పవర్ మార్చి 7 :** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు సజావుగా రాసేవిధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని కాంపెయిన్ ఎగైనెస్ట్ చైల్డ్ లేబర్ (సి.ఎ.సి.ఎల్.) నెల్లూరు జిల్లా కన్వీనర్ మొహమ్మద్ అబ్దుల్ అలీం స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు షేక్ ఖాదర్ బీ, వినయ్ కుమార్‌లతో కలిసి కావలిలోని జిల్లా ఉప విద్యాశాఖాధికారి హరిప్రసాద్, మండల విద్యాశాఖాధికారి వెంకటసుబ్బయ్యలకు తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున పరీక్షలు నిర్వహించే సెంటర్లలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చుడాలని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు ఉన్నారని విద్యార్థులకు ఇవ్వాల్సిన హాల్-టికెట్లు ఇవ్వకుండా మానసికయిబ్బందులకు గురించేస్తున్నారని అటువంటి విద్యాలయాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు పరీక్షలు రాయకుండా ఆపే హక్కు ఎవరికి లేదని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు బకాయిలు విషయంలో వత్తిడి కలిగిస్తే విద్యార్థులు మానసిక వత్తిడికి లోనై పరీక్షలు సరిగా రాయడానికి వీలుండదని, కావున బకాయిలు ఏమైనా ఉంటే టి.సి. ఇచ్చే సమయంలో తల్లి, తండ్రుల వద్ద వసూలు చేసుకొనే విధంగా చూడాలని తెలిపారు.

పెన్ పవర్
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

### పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు

# సమన్వయంతో పనిచేయాలి

**కామధేను బీడింగ్ ప్రాజెక్టు ను వెటర్నరీ శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయండి**

**శ్రీ ఘటిక సిద్దేశ్వరం, శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి దేవస్థానాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి**

**అసెంబ్లీ సమావేశాలలో నియోజకవర్గ అభివృద్ధిపై గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల**




**ఉదయగిరి పెన్ పవర్- మార్చి 7 :** అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శాఖల పనితీరు ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి, పై క్లుప్తంగా ప్రశ్నోత్తరాల సమయంలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. సభాపతి శ్రీ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమా వేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో ముందుకు పోయి శాశ్వత అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు. వీరి సమన్వయం లోపంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, ఆ ప్రాంతాలలో డ్రైనేజీ లేకపోవడం మురికి నీరు రోడ్డు మీద చేరడం తో రోడ్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. కనుక సిసి రోడ్డు వేసే ప్రాంతాలలో ముందుగానే డ్రైనేజీ నిర్మాణం జరిపి తర్వాత సిసి రోడ్లు నిర్మిస్తే రోడ్లకి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో వెనకబడిన ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలంలోని చింతల దేవి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 2500ఎకరాల విస్తీర్ణంలో కామదేను బీడింగ్ ప్రాజెక్టును మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు సహకారంతో నెలకొల్పడం జరిగిందని, ఇక్కడ మేలు జాతి కలిగిన ఒంగోలు జాతి గిత్తలు, ఆవులు, గేదెలు, గొర్రెలు పెంపకాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఈ కామదేను ప్రాజెక్ట్ రెండవదని అని దీనిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ కామదేను బీడింగ్ ప్రాజెక్టు సెంటర్ ను వెటర్నరీ శిక్షణా కేంద్రంగా కూడా అభివృద్ధి చేయాలని సభాపతి ద్వారా మంత్రివర్యులకు తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్యమైన పుణ్యక్షేత్రాలలో ఘటిక సిద్దేశ్వరం మరియు శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి దేవాలయాలు ఉన్నాయని ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చి స్వామివారిని, వెంగమాంబ పేరంటాలను దర్శించుకుంటారని భక్తుల సౌకర్యార్థం మరియు ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సభ ద్వారా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కోరారు. వెనుకబడిన మెట్ట ప్రాంతం అభివృద్ధి గురించి గతంలో ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీలో గళం విప్పుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని సీనియర్ సిటిజెన్లు మెట్ట ప్రాంత వాసులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.



## ఎంఐజి లేఅవుట్‌ను పరిశీలించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి

**కావలి పెన్ పవర్ మార్చి 7 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాలో నుడా చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న కోటంరెడ్డి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మొట్టమొదటిసారిగా కావలి పట్టణం జమ్మలపాలెం వద్ద ఉన్న ఏంఐజి లేబౌట్ ను వైస్ చైర్మన్ సూర్య తేజ (ఐఏఎస్) తో కలిసి సందర్శించారు. సామాన్య, మధ్యతరగతి, ధనికులు, ఉద్యోగస్తులు, ఈ లేఔట్ లో ప్లాట్లు కొనుగోలు చేసి ఉన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వంలో ఈ లేఔట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లేఔట్‌లో కాంట్రాక్టర్ 95% బిల్లు చేయించుకొని ఆ పరిసర ప్రాంతాల్లో సరైన వసతులు కల్పించలేదు. ఈ పరిసర ప్రాంతాలను పరిశీలించిన వైస్ చైర్మన్ సూర్యతేజ, చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు అధికారులతో కలిసి ఆ పరిసర ప్రాంతాన్ని రోడ్ల డ్రైన్ల, వాటర్ ట్యాంకర్లను పరిశీలించారు. అక్కడ ఏమి అభివృద్ధి లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా ఉందని కనీసం రోడ్లు కూడా సరిగా నిర్మించలేదని తెలిపారు . కానీ కాంట్రాక్టర్ చేసిన పనులపై అధికారులు చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నుడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ లేఔట్ ని అత్యంత ఆధునీ కారణంగా తీర్చి దిద్దుతామని ప్రజలకు అన్ని వసతులతో అధికారుల సహకారంతో త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఇక్కడ జరిగిన పనులకు కాంట్రాక్టర్ బిల్లు సుమారు కోట్ల రూపాయల్లో చేసుకున్నట్లు సమాచారం అని ఈ విషయంపై మంత్రి నారాయణతో చర్చించి వీరిపై ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తామని వారు తెలిపారు. అలాగే కావలిలో ఉన్న అక్రమ లేఔట్‌లపై ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా లబ్ధిదారులకు అన్యాయం జరిగితే తప్పక వారికి న్యాయం చేస్తామని ఎవరైనా అటువంటి వారు ఉంటే లబ్ధిదారుడు దగ్గర డబ్బులు తీసుకున్న

తరువాయి 4లో..

## ఎమ్మెల్యే కాకర్ల ఆదేశాలతో కదిలిన పల్లె వెలుగు

### కావలి టు కొండాపురం వయా గానుగపెంట, పల్లె వెలుగు బస్సు ప్రారంభం

**ఉదయగిరి పెన్ పవర్-మార్చి 7 :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్‌టిసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సూచనలతో కావలి డిఎం రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సు గానుగ పేటకు కదిలింది. వివరాల్లోకి వెళితే కొండాపురం మండలం గానుగ పెంటకు పంచాయతీకి ఉదయం ఎనిమిది గంటలకి ఒక సర్వీస్ కలదు. సాయంత్రం వేళ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు కొమ్మి నుండి ఏడు కిలోమీటర్లు కాలినడకన వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కి విషయాన్ని విన్నవించగా, గానుగ పంటకు రెండో సర్వీసును ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని గ్రామస్తుల ద్వారా కావలి డిఎంకి అందజేయడం జరిగింది. వెంటనే స్పందించిన కావలి డిఎం చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సూచనలతో రెండో సర్వీసును గానుగ పెంటకు ఏర్పాటు చేయడం జరిగింది. కావలి నుండి మూడు గంటల 30 నిమిషాలకు బయలుదేరి నాలుగు గంటల 30 నిమిషాలకు గానుగ పెంటకు చేరుకుంటుంది. ఐదు గంటల 30 నిమిషాలకు గానుగ పెంట నుండి కొండాపురం మీదుగా కావలికి చేరుకుంటుంది. ఈ సర్వీస్ ద్వారా నాలుగు గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పడింది. దీంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.




## పవన్ కల్యాణ్ ని విమర్శించే స్థాయి నీకు లేదు జగన్ : అలహరి సుధాకర్

**కావలి పెన్ పవర్- మార్చి 7 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై బుదవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ కావలి నియోజకవర్గం ఇన్చార్జి అలహరి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని చూసి నిన్ను ప్రజలు ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. అందుకోసమే ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించి 11 సీట్లాకే పరిమితం చేశారని తెలిపారు. అయినా



కూడా బుద్ధి రాలేదని మా అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశ రాజకీయాల్లో కీలకమైన వ్యక్తిగా ఉన్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభ్విద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రజల కోసం మన్యం ప్రాంతాల్లో తిరిగి ప్రజల కోసం పనిచేస్తుంటే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎంఎల్ఏగా గెలిపించిన అ నియోజకవర్గం ప్రజల సమస్యలు గాలికి వదిలేసి వర్క్ ఫ్రం హెూం రాజకీయాలు చేస్తున్నారని మీరు ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు మిమ్మల్ని విశ్వసించే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. మరోసారి పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని వారు తెలిపారు.

## సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించండి : విద్యుత్ శాఖ ఏఇ సి.హెచ్.శ్రీనివాసులు



**కావలి రూరల్- పెన్ పవర్ మార్చి 7 :** కావలి రూరల్ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు కరెంటు బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని కావలి రూరల్ ఏఈ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ వారు కరెంట్ బిల్లు ఇచ్చిన 15 రోజుల లోపల బిల్లు చెల్లించిన చో ఎటువంటి అదనపు చార్జీలు ఉండవన్నారు. బిల్లు ఇచ్చిన 15 రోజుల తర్వాత అదనపు చార్జీలు విధించబడతాయని 30 రోజులు లోపల అనగా నెలాఖరు లోపల బిల్లు చెల్లించినచో తరువాత నెల ఒకటవ తారీకు నుండి ఎప్పుడైనా ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మీ యొక్క బిల్లు లేదా దరఖాస్తును విద్యుత్ సర్వీసును తొలగించడం జరుగుతుంది అన్నారు. మరియు తొలగించిన విద్యుత్ సర్వీసును సాయంత్రం ఐదు గంటల లోపు మాత్రమే పునరుద్దించబడుతుందని సాయంత్రం ఐదు గంటల తర్వాత వచ్చిన వారికి మరుసటి దినం వరుస క్రమంలో సర్వీస్ ను పునరుదించబడతాయన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ నెల ఆఖరి తేదీలోపు విద్యుత్ బిల్లు చెల్లించి సంస్థకు సహకరించాలని మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులను ఈ సందర్భంగా కోరారు.

### అవినీతి మరక అంటించాలంటే...

# ఉద్యమానికి ఊపిరి పోస్తాం

**ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే వెంటే మేమంతా**

**ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి.నాయకులు, గొల్లపల్లి, గోచిపాతల, పందిటీ**

**ఉదయగిరి పెన్ పవర్-మార్చి 7 :** ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అవినీతి మరక అంటించాలని చూస్తే ఉద్యమానికి ఊపిరి పోస్తామని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, జాతీయ నాయకులు, గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నేతల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అగ్ర దేశమైన అమెరికాలో స్థిరపడి భరతమాత బిడ్డగా పురిటి గడ్డ రుణం తీర్చుకునేందుకు మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కాలుమోపి మండల కేంద్రమైన వింజమూరులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని ఎన్టీఆర్ సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించి అన్నా క్యాంటీన్ ద్వారా నిరుపేదల ఆకలి తీర్చి, కుటుంబ పోషణ కోసం తోపుడు బండ్లను పంపిణీ చేసి అన్నదాతలను ఆదుకునేందుకు వ్యవసాయ పనిముట్లను ఉచితంగా పంపిణీ చేసి, ఆడపడుచుల ఆర్థిక ఎదుగుదలకు కుట్టు మిషన్ మరియు బ్యూటిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా శిక్షణ ఇచ్చి ప్రజా సేవకుడుగా పేరుపొందిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఉద్యమానికి శ్రీకారం చుడతామని, హెచ్చరించారు. కొన్ని చానల్స్ పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ వారు పనిగట్టుకొని వారి లాభార్జనే ధ్యేయంగా ఎదుటివారి పై బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఇకపై అటువంటి వారిని సహించము అని తెలిపారు. ప్రతి సామాన్య మానవుడు కూడా నేరుగా కలుసుకునే అవకాశం కల్పించిన నేత మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని తెలిపారు. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే కి మేమందరం ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో ఎలాంటి సమస్యను తీసుకొని వచ్చిన ఇట్టే పరిష్కరిస్తున్నారని ఇటువంటి ఎమ్మెల్యే దొరకడం మన అదృష్టం అని తెలిపారు.

గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్యాయాలను బహిర్గతం చేయలేని వారు ఇప్పుడు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేయడం విడ్డూరంగా




ఉందన్నారు. పదవులు పంపకాలు, కాంట్రాక్టర్ల వాటాలు వీరి చేతుల మీద గానే పంచాలి అన్నట్లు ప్రచారం చేయడం, ఛానల్ ప్రచారానికి పరాకాష్ట అన్నారు. వీరు వెనక ఎవరు ఉన్నది, అందరికీ తెలుసు అన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యే నేర్పిన సహనంతో ఉన్నామని ఇకపై సహించబోమని తెలిపారు. ఇకపై తప్పుడు కథనాలను ప్రచారం చేస్తే ఉద్యమకారుల ఆగ్రహానికి గురవుతారన్నారు. కనుక ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే కాకర్ల కి వెన్నంటి నడిచి ఉదయగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జీలు సీనియర్ నాయకులు, బెజవాడ బాల గురవయ్య మాదిగ, గొల్లపల్లి మోహన్ రావు మాదిగ,గంగపట్ల సింహాద్రి మాదిగ,గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, నందిపోగు వెంగళరావు మాదిగ,మల్లెల తిరుమలేష్ మాదిగ, కొడవటికంటి కిరణ్ రాజశేఖర్ మాదిగ, బొర్రా వెంగళరావు మాదిగ, గంగపట్ల మురళి మాదిగ, బర్రె అర్జున్ మాదిగ, తాతిపూడి మోషే మాదిగ, ఎన్.మరియదాస్ మాదిగ,గంగపట్ల నాగరాజు మాదిగ, గొల్లపల్లి చిన పెంచలయ్య మాదిగ, కొసినపోగు రవి మాదిగ, పిడతల అనిల్ మాదిగ, కాశిపోగు విజయ్ మాదిగ, పి.కిరణ్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కావలి పెన్ పవర్ మార్చి 7 :** కావలి పట్టణం లోని స్థానిక మద్దురపాడు వద్ద ఉన్న డి.బి. ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి రమేష్ బాబు, లేడీ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళల రక్షణ గురించి వక్తృత్వ పోటీలను, మ్యూజికల్ చైర్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు అని వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు

తరువాయి 4లో..



